


National Library Week Celebrations Inaugurated by Dr.I.Vijayababu, Principal, Dr.V.S.Krishna Govt.Degree College (A), Visakhaptnam



A meeting organized on **NATIONAL LIBRARY WEEK** Celebrations and garlanded to Sri.S.R.Ranganathan and Sri. Iyyanki. Venkataramanayya by Dr.I.VIJAYABABU, Principal, Dr.V.S.Krishna Govt.Degree College (A), Visakhaptnam and Dr.V.DHANA RAJU, Head of the Dept., Dept. of Library & Information Science, Andhra University




Prayer at **NATIONAL LIBRARY WEEK** Celebrations Meeting




Inaugural speech given by Dr.I.VIJAYABABU, Principal, Dr.V.S.Krishna Govt.Degree College (A), Visakhaptnam




Speech given by Dr.V.DHANA RAJU, Head of the Dept, Dept. of Library & Information Science, Andhra University, Visakhaptnam




Library report given by Sri.M.SRINIVASA PRASAD, Lecturer in Library Science, LRC, Dr.VSKGDC, Vsp.



Staff and students were attended at National Library Week Celebration meeting




Student Speech regarding National Library Week Celebrations




Prize distribution to students




Prize distribution to students



Felicitation to Dr.I.Vijaybabu, Principal, Dr. V.S.Krishna Govt.Degree College(A),Vsp









Competitions conducted to students

# విజ్ఞాన భాండాగారాలు గ్రంథాలయాలు



కార్యక్రమంలో కృష్ణా కళాశాల ఉపాధ్యాయులు



ఎంవీపీ గ్రంథాలయంలో పుస్తకం ఆవిష్కరిస్తున్న రచయితలు

**మద్దిలపాలెం:** విజ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆంధ్రా యూనివర్సిటీ లైబ్రరీ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ విభాగాధిపతి ఆచార్య డాక్టర్ వి.ధనరాజు అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలను మద్దిలపాలెంలోని డాక్టర్ వి.ఎస్.కృష్ణా డిగ్రీ కళాశాలలో మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విద్యార్థులు విధిగా సందర్శించాలన్నారు. అనంతరం వ్యాస రచన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.విజయబాబు, వైస్ ప్రిన్సిపాల్ సి.వి.ఎస్.ఎస్.శాస్త్రి, డాక్టర్ సీహెచ్.లలిత, పి.జయ, పి.లత, విష్ణుమూర్తి, పి.ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**ఎంవీపీ గ్రంథాలయంలో సాహిత్య సమ్మేళనం**

**ఎంవీపీ కాలనీ:** ఎంవీపీ కాలనీ నగర శాఖా గ్రంథాలయంలో రచయితల సాహిత్య సమ్మేళనం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టీల్‌ప్లాంట్ విశ్రాంత అధికారి, రచయిత సుసర్ల సర్వేశ్వర శాస్త్రి రచించిన 'విజయసేనుడి విజయయాత్ర' పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రచయిత సర్వేశ్వర శాస్త్రి, రచయిత్రి డీవీ లక్ష్మి మాట్లాడుతూ రచనల విశిష్టతను వివరించారు. గ్రంథాలయాలను వినియోగించుకొని నాటి కవులు, రచయితలు సమాజాన్ని చైతన్యపరిచే అనేక రచనలు చేశారన్నారు. నేటి యువత సైతం గ్రంథాలయాల్లోని పుస్తక విజ్ఞానం వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ రాజా మహిళా కళాశాల ప్రిన్సిపల్ సి.సాంబశివరావు, గ్రంథాలయాధికారి ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

**ఆరిలోవ:** గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా చినగదిలి దరి సంతపాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు మంగళవారం కథల పుస్తకాలు ప్రదర్శించారు. ప్రధ్యానోధ్యాయుడు సీహెచ్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాక్షి Wed, 17 November 2021
https://epaper.sakshi.com/c/64391154

Newspapers clippings



# వ్యక్తిత్వ వికాసానికి గ్రంథాలయాలు తోడ్పాటు

సిరిపురం, నవంబర్ 16 (ప్రభన్యూస్)ః వ్యక్తిత్వ వికాసానికి గ్రంధాలయాలు ఎంతగానో తోడ్పడతాయని ఆంధ్రాయూనివర్సిటీ లైబ్రరీ విభాగాధిపతి డాక్టర్ వి.ధన రాజు పేర్కొన్నారు. గ్రంధాలయ వారోత్సవాలను పురస్కరించుకొని డాక్టర్ వివిఎస్ కృష్ణా డ్రి గ్రీ కాలేజిలో కాలేజి ప్రిన్సిపాల్ విజయబాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ గ్రంధాలయాలు సమాచారాన్ని అందిస్తూనే వ్యక్తిత్వ వికాశానికి ఎంతగానో తోడ్పడతాయని పేర్కొన్నారు. గ్రంధాలయాల పరిస్థితి, టెక్నాలజీ వల్ల వచ్చే లాభ నష్టాలను గ్రంధాలయాల ప్రధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సివిఎస్ఎస్ శాస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ లత, ఐక్యూ ఏసి కో 6ఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ విష్ణుమూర్తి, సిబ్బంది డాక్టర్‌పి,ఉమామహేశ్వరరావు, ఎం. శ్రీనివాస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Wed, 17 November 2021
https://epaper.prabhanews.com/c/64391627

Newspapers clippings

# కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు



అల్లిపురం, నవంబరు 16, ప్రభాతవార్త

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా డా. వి. ఎస్. కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.విజయబాబు అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రా యూనివర్శిటీ హెడ్ఆఫ్‌ది డిపార్ట్‌మెంట్ ఆఫ్ లైబ్రరీ ఇన్ఫార్మేషన్ సైన్స్ డా.వి.ధనరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు సామాచారాన్ని అందిస్తునే వ్యక్తిత్వ వికాశానికి ఏవిధంగా గ్రంథాలయాలు ఉపయోగపడతాయో విద్యార్థులకు వివరించారు. ముఖ్యఅతిథి తన ప్రసంగంలో నేడు గ్రంథాలయాల పరిస్థితి, టెక్నాలజీ వల్ల వచ్చే లాభాలు నష్టాలు మరియు గ్రంథాలయాల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఈ నేపథ్యంలో విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో బహుమతి ప్రధానం జేశారు. ఈ కార్యక్రమానికి కళాశాళ వైస్ ప్రిన్సిపాల్ డా.సివిఎస్ఎస్ శాస్త్రి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా.సిహెచ్ లలితా, డా.పి.జయ, డిఆర్‌సి, కోఆర్డినేటర్, ఎకనామిక్ కోఆర్డినేటర్ డా. పి.లత, డా.సిహెచ్ విష్ణుమూర్తి, ఇతర అధ్యాపక సిబ్బంది,ఎం.శ్రీనివాస ప్రసాద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వార్త
Wed, 17 November 2021
https://epaper.vaartha.com/c/64391386

Newspapers clippings